## ..నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ


నిరుపేదలకు సరుకులు అందజేస్తున్న కిరాణా వర్తక సంఘం ప్రతినిధులు

**గజ్వేల్ టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి సౌజన్యంతో పలువురు నిరుపేదలకు సంక్రాంతి పండుగకు సంబంధించిన సరుకులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధి బిక్షపతి మాట్లాడుతూ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి పేదలకు బట్టలు, కిరాణా సరుకులు, దుప్పట్లు, బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. పేదలను ఆదుకోవడానికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి దూబకుంట మైత్రాములు మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా తమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, కిరాణా సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మర్యాల శ్రీనివాస్, లింగం, కోశాధికారి కాపర్తి వైకుంఠం, డి.ప్రభాకర్, డి.లక్ష్మణ్, బి.రాము, ఎస్.రాజప్ప పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య సర్వసభ్య సమావేశం

**గజ్వేల్, జనవరి 12 (ప్రభాతవార్త):**
గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం గజ్వేల్ పట్టణంలోని సత్యసాయిబాబా ఆలయంలో నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఆలయంలో రుద్రాభిషేకం, మహిళ సంఘ సభ్యులచే లలితా సహస్ర నామ పారాయణం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు దేశపతి శంకరశర్మ, గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని వినతి

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణంలో ని ఎన్ హెచ్ 765 డి జాతీయ రోడ్డు నర్సాపూర్ పట్టణంలోని రోడ్ల పై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటూ నర్సాపూర్ పట్టణంలోఈ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పలుచోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంతారం సుధీర్ గౌడ్ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి కి ఎస్సై లింగం కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని ఈ రోడ్డులో గల ఎన్జీవోస్ చౌరస్తా మూలమలుపు వద్ద, బస్టాండ్ మెయిన్ రోడ్డు లో తరచూ అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులు. పాదాచారులు రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని అదేవిధంగా వికలాంగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలో ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్లలో బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సీఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం లకు వినతి పత్రం అందజేశారు.

### ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎన్జీవోస్ కాలనీ వాసులు పి.ఆనంద్ కుమార్ కోరారు, ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌మెదక్ 765 డి జాతీయ రహదారి పై వాహనాలు అతి వేగంగా వస్తున్నాయని, ఎన్జీవోస్ కాలనీ ప్రజలు రోడ్డు దాటేందుకు భయపడుతున్నారన్నారు, దీని దృష్టిలో ఉంచుకొని ఉన్నత అధికారులు కాలనీ కి వెళ్లే చౌరస్తాలో స్పీడ్ నియంత్రణ సూచికలను అదేవిధంగా ప్రజలు చిన్నపిల్లలు రోడ్డు క్రాస్ కోసం జీబ్రా లైన్లను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు ,నేషనల్ హైవే అథారిటీ అధికారులు వెంటనే స్పందించి ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చెయ్యాలని ఆయన ఉన్నతాధికారులకు కోరుతున్నారు .

## బిజెపి ఆధ్వర్యంలో ఏకాభిప్రాయ సమావేశం

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ రూరల్ బిజెపి అధ్యక్షుని ఎన్నిక కోసం ఏకాభిప్రాయ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ మాట్లాడుతూనర్సాపూర్ రూరల్ బిజెపి అధ్యక్షుని ఎన్నిక అందరి అభిప్రాయాలు సేకరించాలన్నారు. .మెరకు అందరి ఏకాభిప్రాయం మేరకు ఎన్నుకోవాలని బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ గోద రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ బుచ్చేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, బిజెపి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు తదితరులుపాల్గొన్నారు.

### ఆర్‌పిఎల్ విజేతలకు ప్రైజ్ మనీ ప్రకటించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ


ఆర్‌పీఎల్‌లో భాగంగా టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 12 ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని ఆదివారం ఆర్‌పీఎల్ సీజన్-4 నిర్వాహకులు, రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొండ కృష్ణ, తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్‌లు ప్రైజ్ మనీ ప్రకటించాలని కోరడంతో మండల కాంగ్రెస్ పార్టీ తరపున నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి వెంటనే విన్నర్ ప్రైజ్ మనీ 20 వేలు, రన్నర్ ప్రైజ్ మనీ 10 వేలు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆర్‌పీఎల్ నిర్వహకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఫైనల్ రోజున రాజిరెడ్డి చేతుల మీదుగా అట్టి ప్రైజ్ మనీ అందించినట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొండ కృష్ణ, తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్, మాజీ ఉప సర్పంచ్ మచ్చ శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్, వంజరి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లి చందు, పీఏసీఎస్ చైర్మన్ వంజరి మల్లేశం, విద్యా కమిటీ మాజీ చైర్మన్ కొమ్మల రవీందర్ గౌడ్, ఎనిమిది జట్ల కెప్టెన్లు, క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**అమీన్‌పూర్, జనవరి 12 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉసికెబావిలో హజ్రత్ సయ్యద్ సదుల్లా హుస్సేనిషా బాబా దర్గాలో అంగరంగ వైభవంగా ఉర్సు ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఛంగా ఉత్సవ నిర్వాహకులు కాట శ్రీనివాస్ గౌడ్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
==

# కొండపోచమ్మ సాగర్‌లో యువకుల మృతి చాలా బాధాకరం

ప్రాజెక్టుపై పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలి
-కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు విహెచ్.హనుమంతరావు

**మర్కుక్, జనవరి 12 (ప్రభాతవార్త):**
కొండపోచమ్మ సాగర్‌లో హైద్రాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతిచెందడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విహెచ్.హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైద్రాబాద్ పట్టణానికి అతి సమీపంలో కొండపోచమ్మ సాగర్ ఉండడంతో సెలవుల సమయంలో యువకులు అత్యధికంగా ఇక్కడికి చేరుకొని ఫోటోలు, సెల్ఫీలు దిగుతున్నారని, ప్రాజెక్టు లోపలికి వెళ్ళడానికి అనుమతి లేకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు చనిపోవడం మనసును కలచివేసిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్‌పై వెంటనే ఐదుగురు గజ ఈతగాళ్లను, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన యువకులు ఐదుగురు మృతిచెందిన వార్తను ఉదయం పేపర్‌లో చూడగానే మనస్థాపానికి గురయ్యానని, ముషీరాబాద్ నుండి చాలా మంది తనకు


కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించి మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డితో ఫోన్‌లో

ఫోన్ చేసి మా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, దామరకుంట గ్రామ అధ్యక్షుడు పత్తి నర్సింలు, అంజి తదితరులు ఉన్నారు.

# బ్రతుకు భారం - బస్టాండే శరణ్యం


ఖాజాపూర్ బస్టాండ్ లో నివాసముంటున్న వృద్ధురాలు

**చిన్నశంకరంపేట, జనవరి 12, ప్రభాతవార్త:** బ్రతుకేమో భారంగా సాగుతుంది. జీవించడం కష్టంగా మారింది. అందరూ ఉన్న ఒంటరిగా ఉంటూ ఆ దేవుడి దగ్గరికి ఎప్పుడు వెళ్దామా అని ఆలోచిస్తూ బ్రతుకును భారంగా నెట్టుకొస్తుంది ఆ వృద్ధురాలు. కడుపుకు సరైన తిండి లేక... ఉండటానికి స్థలం లేక బస్టాండ్‌నే నివాసంగా చేసుకొని చలికి వణుకుతూ జీవనం సాగిస్తుంది ఆ వృద్ధురాలు పోచమ్మ.. వివరాల్లోకి వెళ్తే..చిన్న శంకరంపేట మండల పరిధి కాజాపూర్ గ్రామానికి చెందిన బాల పోచమ్మకు చిన్నతనంలోనే పోచయ్యతో వివాహం జరిగింది. తన కొడుకు పోచయ్య చిన్నగా ఉన్నప్పుడే చనిపోయాడు. ఆమె తన భర్త పేరుని కుమారునికి పెట్టుకొని అన్ని తానై జీవించింది. బాల పోచమ్మ రోజు కూలి పనికి చేస్తూ, కూలి పని దొరకనప్పుడు భిక్షాటన చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేది. కుమారుడు పోచయ్యకు సత్యంమాన మహిళతో వివాహం చేసింది. ఉన్న కొద్దిపాటి స్థలంలో గుడిసె వేసుకొని ఒకవైపు కుమారుని కుటుంబం ఇంకోవైపు బాలపోచమ్మ నివాసం ఉండేవారు. పోచయ్యకు ఇద్దరు కుమారులు బాబు కుమారులు పుట్టడంతో వారిని చూసుకుంటూ కాలం వెలదీస్తూ వచ్చింది. ఇంతలో విధి పగబట్టింది. కుమారుడు పోచయ్య కాలుకు దెబ్బ తగలగా హాస్పిటల్లో చూపించారు. షుగర్ వ్యాధి సోకిందని కాళ్లు మొత్తం చెడిపోయిందని కాలు తొలగించకపోతే ప్రాణానికే ప్రమాదం అని తెలుపడంతో కాలును తొలగించారు. కుమారుడు మంచానికే పరిమితం కావడంతో కుటుంబ భారం బాల పోచమ్మ భార్య సత్తెమ్మ లపై పడింది. వారు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.

పెద్ద మనుమడు బాబు నాయనమ్మ పోచమ్మను చూసుకుంటూ ఉండేవాడు. కొన్ని రోజుల క్రితం బాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాళ్లు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఉన్న చిన్నపాటి గుడిసెలో కాలు పోయిన కుమారుడు మనుమడు బాబులు మాత్రమే ఉండటానికి వీలుంది. చేసేది లేక బాల పోచమ్మ స్థానికంగా ఉన్న బస్టాండ్లో నివసిస్తూ కాలం వెళ్లదీస్తుంది. అంగవైకల్యంలో ఉన్న కుమారుడు పోచయ్యకు తనకు పింఛన్ రాకపోవడంతో బ్రతకడానికి ఇబ్బందులు పడుతున్నామని ఆమె ఆవేదనతో తెలిపింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆ వృద్ధురాలు కోరింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నామని, ఉండటానికి చిన్నప్పటి గుడిసె తప్ప ఏమీ లేదని అధికారులు దయతలచి ఆదుకోవాలని ఆమె కోరుతుంది. తనకు తన కుమారుడికి పింఛన్ మంజూరు చేయాలని ఆమె రోదిస్తూ కోరింది. ఈ బస్టాండ్ ఇద్దరు వృద్దులకు నివాస గృహంగా మారింది.

# మద్దతునిచ్చి దీక్షలో పాల్గొన్న పంజ విజయ్‌కుమార్

రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు...

***రామాయంపేట, జనవరి 12, ప్రభాతవార్త :***
మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ డబ్బుల కోసమే అధికారంలోకి వచ్చారా....? రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డున పడుతుంటే చోద్యం చూస్తున్నారా...? అని నిజాంపేట మాజీ జెడ్పీటీసీ, మెదక్ బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పంజ విజయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. నిజాంపేట మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాగా ఆదివారం రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకోగా, పంజ విజయ్‌కుమార్ దీక్షలో పాల్గొని భారతీయ జనతా పార్టీ తరపున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. గత ప్రభుత్వం హాయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర చేయడంతో రూ.24 కోట్లను రోడ్డు మరమ్మత్తుల కోసం కేటాయించిన విషయం ఆయన గుర్తు చేశారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రకాల పన్నులు విధించి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డున పడేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ విషయం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్, ఆర్ అండ్ బి ఈఈ గార్ల దృష్టికి సైతం తీసుకెళ్తే బిల్లులు కడితేనే పనులు ప్రారంభమవుతాయని చెప్పడం దారుణమన్నారు. కాగా ఈ విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లగా,


దీక్షలో మాట్లాడుతున్న పంజా విజయ్‌కుమార్

ఆయన అధికారులతో మాట్లాడితే తూతూ మంత్రంగా ఒకరోజు మాత్రమే తాత్కాలికంగా పనులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ లాగా ఏఆర్ఆర్,ష్ం లభిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ దీక్షలో లింగం, సంజీవ్, దుర్గయ్య, మెట్టు లింగం, పాగాలా ఎల్లయాదవ్, కమ్మరిపల్లి ఎల్లయ్య, నరేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వడ్ల శ్యాములు, భానుచందర్, ఎల్లాగౌడ్, కార్తిక్, లక్ష్మణ్ తదితరులున్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

-గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి

**వర్గల్, జనవరి 12 (ప్రభాతవార్త):** ప్రతి వాహనదారుడు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆదివారం గౌరారం బస్టాండ్ వద్ద గ్రామ ప్రజలకు, యువకులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరారం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడు బలి.

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 12, ప్రభాతవార్త :**
ఆన్‌లైన్‌బెట్టింగ్ మాయలో పడి మరో యువకుడు బలయ్యాడు.... ఇటీవల కాలంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి....అప్పుల పాలై ప్రాణాలు కోల్పోతున్నయువకుల సంఖ్య పెరిగిపోతుంది. తాజాగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి, అప్పుల పాలై శనివారం రాత్రి ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రశాంత్ (24) హైదరాబాద్‌లోని తూంకుంట ప్రాంతంలోని ఓ పెట్రోలు బంకులో పనిచేస్తున్నాడు. కాగా అతను ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై సుమారు 9లక్షల వరకు అప్పుల పాలయ్యాడు. అవి తీర్చే మార్గం లేక చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. యువకుల చెడు మార్గాలలో వెళ్ళి కన్న తల్లిదండ్రులను శోక సముద్రంలోకి నెట్టవద్దని గ్రామంలోని పలువురు రోదిస్తూ వేడుకోవడం పలువురిని కంటతడిపెట్టించింది.

## వైభవంగా గోదా రంగనాథస్వామి కళ్యాణమహోత్సవం



**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 12, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీలోని పాండచెరువు కట్ట శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగానిర్వహించారు. ఆలయఅర్చకులు కూర్మాచలం సత్య నారాయణాచార్యులు, కూర్మాచలం శ్రీనివాసాచార్యులు, కూర్మాచలం రాఘవాచార్యుల వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం...కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాసంలో శ్రీ గోదాదేవి 30 పాశురాలు శ్రీ రంగనాథస్వామికి నిత్యం పఠిస్తామన్నారు. అందులో భాగంగా ఈరోజు శ్రీగోదా సమేత రంగనాథస్వామి వార్ల కళ్యాణ నిర్వహించినట్లు తెలిపారు. ళ్యాణంలో 12 జంటలు పాల్గొనగా, పెద్దఎత్తున భక్తులు కళ్యాణాన్ని వీక్షించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నవాత్ ప్రభాకర్‌తో పాటు సభ్యులు నక్క సిద్దరాములు, నవాత్ మహేష్, నవాత్ నవీన్, మధునాల స్వామి గౌడ్, నవాత్ రాజేంద్రప్రసాద్, సాంగని సుధాకర్, సాంగని బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిత్తారమ్మ దేవి జాతర పోస్టర్ ఆవిష్కరణ

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి12, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో వెలిసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర పోస్టర్‌ను ఆదివారం నాడు సగర సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 24 నుండి 27 వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. స్థానిక సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే తేది ఆదివారం నాడు ఉదయం 5.30 గంటలకు నిత్యపూజలు, ఉదయం 11.05 నిమిషములకు అమ్మవారికి శాంతి కళ్యాణము, ఒడిబియ్యము, సాయంత్రం 5.30 గంటల నుండి అమ్మవారికి బోనాలు తీయుట, నిత్య బలిహారాలు, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనము. 27వ తేదీ సోమవారం నాడు ఉదయం 5.30 గంటలకు నిత్యపూజలు, మధ్యాహ్నం 12.30 గంటలనుండి అన్నప్రసాద వితరణ, సాయంత్రం 5.30 గంటలకు బోనాలు గృహప్రవేశం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు జొన్నోజు నాగరాజుచార్యులు తెలిపారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద


వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 12, ప్రభాతవార్త :**
రామాయంపేట మున్సిపాలిటీలో స్వామి వివేకానంద 162వ జయంతిని ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సిద్దిపేట చౌరస్తాలోని వివేకానంద విగ్రహాన్ని పూలతో అలంకరించి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు దోమకొండ చిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు స్పూర్తి ప్రధాత అయనటువంటి స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ( పతి యేడు తమ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు వెన్నెల కిరణ్‌కుమార్, దోమకొండ శ్రీనివాస్, మర్కు అజేష్, మెట్టు రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.
..

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 12, ప్రభాతవార్త :**
నేటి విద్యార్థులే రేపటి పౌరులని, విద్యార్థులందరూ స్వామి వివేకానంద గొప్పతనాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ సూచించారు. ఆదివారం నాడు స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని స్థానిక వివేకానంద విద్యాలయంలో 32 ఫీట్ల భారీ వివేకానంద చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే వివేకానందుని గొప్పతనాన్ని మార్గదర్శకంగా తీసుకొని, జీవితంలో అత్యన్నత స్థాయికి వెళ్లాలన్నారు. వివేకానంద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు రాంకుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్వదేశంలోనే కాకుండా, అమెరికా, ఫ్యాన్స్, ఇంగ్లాండ్ వంటి దేశాలలో పర్యటించి భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సంపద, వేదాంత తత్వం అందించి జగమంతా జాగృతం చేశారన్నారు. అరైస్, అవేక్ అండ్ స్టాప్ నాట్ టిల్ ద గోల్ ఈస్ రీచ్డ్ అన్నటువంటి వివేకానందుని వచనాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ అభ్యున్నతియే కాకుండా దేశాభ్యునితిలో ముందుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం విద్యాలయంలోని విద్యార్థులచే ఆ మహాత్ముని స్ఫూర్తిదాయకమైన సూక్తులతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టడం జరిగింది. సిద్దిపేట చౌరస్తాలో గల వివేకానంద విగ్రహం వద్ద విద్యార్థులు ప్రదర్శించిన సూర్య నమస్కారాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ బాలరాజుతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :**
స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ చికాగో సర్వమత సమావేశానికి భారతదేశ ప్రతినిధిగా స్వామి వివేకానంద హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన భారతదేశ ఔన్నత్యాన్ని ఖ్యాతిని, సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. స్వామి వివేకానందుని స్ఫూర్తిని తీసుకొని యువత ఆయన అడుగుజాడలలో నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శివంపేట ఎంఈఓ బుచ్చా నాయక్ తో పాటు పి ఆర్ టి యు జిల్లా రాష్ట్ర బాధ్యులు కే . చేన్న , ఎల్ కె చందర్, రమేష్, ఇంతియాజ్, జత్య, నవాజ్, ప్రసన్న కుమార్, సత్యనారాయణ, సంతోష్ కుమార్, సదానందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**పటాన్‌చెరు, జనవరి 12, ప్రభాతవార్త:**
వివేకానంద జయంతి పురస్కరించుకొని సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతియా యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరైయ్యారు. వేడుకలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన యువ రైతులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామానికి చెందిన ఆది రామకృష్ణకి అవార్డు దక్కింది, ఈ సందర్భంగా అది రామకృష్ణ ఆ సంస్థ సభ్యులకు అలాగే ఎమ్మెల్సీ కోదండరాం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రాయుడు కార్యదర్శి శ్రవణ్ సభ్యులు రాజేష్ వివిధ జిల్లాల నుంచి యువ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

**పటాన్‌చెరు, జనవరి 12, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో జిన్నారం గ్రామ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 162 వ స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జాతీయ నిఖిల్ కోయిల్ అవార్డు గ్రహీత జి. వెంకటేశం గౌడ్, దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సామాజిక నాయకులు నవభారత్ నిర్మాణ యువసేన అధ్యక్షులు మెట్టు శ్రీధర్ తదితరులు హాజరైయ్యారు.

ఈ సందర్బంగా వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు గోకర్ నికుల్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తి యువతకు ఆదర్శమని అయన బాటలో యువత సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథిలు మాట్లాడుతూ భారతదేశం గర్వపడేవిదంగా స్వామి వివేకనంద చికాగో సర్వమత సమావేశానికి భారతదేశ ప్రతినిధిగా హాజరై భారతదేశ ఔన్నత్యాన్ని ఖ్యాతిని, సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని ఆయను కొనియాడారు.

.వివేకానంద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే లాంటి మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని భారత దేశ కీర్తిని సాధించాలని యువతరం ఐక్యమై యువజన సంఘాల ద్వారా గొప్ప సంకల్పబలంతో సమాజ మార్పు కోసం కంకణ బదులు కావాలన్నారు, యువతీ యువకులు వివిధ రంగాల్లో ప్రాతినిధ్యం వహించి క్రీడా స్ఫూర్తితో పాటు సామాజిక సేవ స్ఫూర్తిని కలిగి ఉండాలని వారు అభిలాషించారు, ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా రాష్ట్ర బాధ్యులు కే . చేన్న, ఎల్ కె చందర్ రమేష్, ఇంతియాజ్, జత్య నవాజ్ ప్రసన్న కుమార్ సత్యనారాయణ సంతోష్ కుమార్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, జిన్నారం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయి కోటి రాజేష్, శ్రీనివాస్ గౌడ్, బి. బ్రహ్మేంద్ర గౌడ్, గోపి, శ్రీధర్ గౌడ్, మల్లేష్,, అనిల్, రాజ్ కుమార్, సాయి గౌడ్, శివ, అరుణ్, వికాస్, చిరంజీవి, శేఖర్, సంజీవ్, సాయి, రాజు, అనిల్, సుమంత్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

## మనూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్

**మనూర్, జనవరి 12, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖున మండల కేంద్రమైన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దోసపల్లి బిరాదర్ దత్తు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు (జట్టు) 500వందల రూపాయల ఎంట్రీఫీజును 14వ తేదీ లోపు చెల్లించి సాయంత్రం 5గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టోర్నమెంట్ విజేత జట్టుకు 15వేలు, రన్నర్ జట్టుకు 7500 రూపాయలను అందచేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు అంజిరెడ్డి(9177569848), నాగేష్ (8106834013), సంతోష్ (9440960031), మహేష్ (964231 5897), విజయ్(9347617780). జ్ఞానేశ్వర్ (800081 84181), సంజీవరెడ్డి (90143899435)లను సంప్రదించాలని టోర్నీ నిర్వాహకులు సూచించారు.

## కక్షలతో యువకుడి హత్య

**సంగారెడ్డి టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:** ఓ కేసులో అనవసరంగా ఇరికించాడన్న కక్షతో ఓ యువకుడిని మరో యువకుడు హత్య చేసిన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సిఐ ఎస్ రమేష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర జిల్లాకు చెందిన షేక్ సమీర్ అలియాస్ అమూల్ (27) జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టనానికి వలస వచ్చి డ్రైవర్‌గా పనులు చేస్తూ పట్టణంలోని శాంతినగర్‌లో భార్య, పిల్లలతో జీవనం సాగిస్తున్నాడన్నారు. సమీర్ డ్రైవర్ పనితో పాటు చాటుమాటుగా దొంగతనాలు చేస్తూ ఉన్నాడన్నారు. సమీర్‌పై సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు పటాన్‌చెరు, శంకరపల్లి, సదాశివపేట పోలీసు ఠాణాలో దొంగతనం, ఇరత కేసులు నమోదయి ఉన్నాయన్నారు. సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటకు చెందిన అనీస్ (32)ను ఓ కేసులో నిందితుడిగా సమీర్ ఇరికించాడన్న కోపంతో అనీస్ సమీర్‌పై కక్ష పెంచుకుని అదునుకోసం వేచి చూస్తూ ఉండగా శనివారం రాత్రి పట్టణంలోని సితార థియేటర్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో తనతో పాటు తెచ్చుకున్న కత్తితో సమీర్ గొంతు, మెడపై కోసి హత్య చేశాడన్నారు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు నిందితుడు అనీస్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి నిందితుడు అనీస్‌ను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎస్ రమేష్ వివరించారు.

## పండగ సెలవుల్లో పిల్లలు జాగ్రత్త

### -మండల ప్రజలకు ఎస్ఐ వెంకట్‌రెడ్డి

**సిర్గాపూర్, జనవరి 12, ప్రభాతవార్త:**
సంక్రాంతి పర్వదినాలను పురష్కరించుకుని విద్యాసంస్థలకు సెలవులు ఉండటంతో చిన్నారులపై పోషకులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి మండల ప్రజలకు సూచించారు. సెలవుల సంతోషంలో చిన్నారులు పతంగులు ఎగరేసుకుంటూ ఉల్లాసంగా, ఆనందగా మయమరిచి ఆడుకుంటూ ఉంటారని, విద్యుత్ స్థంబాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, ఇంటి భవనాలపై పతంగుల ఆట ఆడకుండా చూసుకోవాలన్నారు. సైలాన్, సింథటిక్ మాంజాలను వాడకూడదని సూచించారు. మెటాలిక్ మాంజీలకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. పొడి వాతావరణలో మాత్రమే గాలిపటాలు ఎగరేసుకునేలా చూసుకోవాలని సూచించారు. విద్యుత తీగలపై పతంగులు పాడితే వాటిని అక్కడే వదిలేయాలని పంతగులను లాగితే విద్యుత్ తీగలు ఒకదానికి మరొకటి తాకి ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు. పతంగులు ఎగిరేసేటప్పుడు, నీటిలో ఈత కొట్టేందుకు వెళ్లే సమయాల్లో పోషకులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలని ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే



**సిర్గాపూర్, జనవరి 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్, గౌని లక్ష్మయ్య, జెక్కుల ప్రవీణ్, కుమ్మరి సాయిలులకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. జ్ఞానేశ్వర్, లక్ష్మయ్యలకు 60వేల రూపాయల చొప్పున, కుమ్మరి సాయిలకు 25వేలు, ప్రవీణ్‌కు 23వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, నాయకకులు నారాగౌడ్, సంగమేశ్వర్ సేట్ ు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి



దుర్గా భవాని మాత దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, జనవరి 12, ప్రభాతవార్త:**
ప్రసిద్ధపుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వేకువ జాముల ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయాప్రాంతాలనుంచిఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బ్రహ్మాచారి, నర్సింలు, వరుణాచారి, బత్తిని రాజు, నరేష్ తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. దుర్గమ్మను దర్శించుకున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాతను ఆదివారం యాదాద్రి జిల్లా విద్యాధికారికంగులసత్యానారాయణ కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కంగుల సత్యనారాయణ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ధనుర్మాసం గోదా దేవికి ఎంతో పవిత్రమైన మాసం

**సిద్దిపేట అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త :**
ధనుర్మాసం గోదా దేవికి ఎంతో పవిత్రమైన మాసమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ ప్రసన్నంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన గోదా కళ్యాణంలో ఆదివారం పాల్గొనిఆయన ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. భగవన్నామ స్మరణ.. సేవలో ఉన్న తృప్తి ఎందులో ఉండదన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం హరీష్‌రావును ఆలయ నిర్వహకులు ఘనంగా సత్కారించారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు

**వెల్దుర్తి, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హనుమాన్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, టైలర్ పోచయ్య, ప్రభాకర్, సురేష్, బాలకృష్ణ, పవన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి

**టేక్మాల్, జనవరి 12 ప్రభాతవార్త:**
భారతీయ యువతర వీరుడుస్వామివివేకానంద జయంతిని మండల కేంద్రమైన టేక్మాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడిగా స్వామి వివేకానందను పరిగణిస్తారన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన వివేకానందస్వామి 1863 జనవరి 12న కోల్‌కతాలో జన్మించా రన్నారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వివేకానందకు తన తల్లిదండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్ దత్, 1893లో, ఖేత్రి రాష్ట్రానికి చెందిన మహారాజా అజిత్ సింగ్ అభ్యర్థన మేరకు, తన పేరును వివేకానందగా మార్చుకున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 12న ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని కూడా జరుపుకుంటారు. ఆయన ఆశయ సాధనకు అందరుకృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులునాయికోటిభాస్కర్, నాయికోటి వెంకటేష్, ఆదర్శ యువజన సంఘం ఎర్రోళ్ల శేషు, అద్వైత యువజన సంఘం అధ్యక్షులు కోయిలకొండ దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప,



టేక్మాల్‌లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమాన్‌కిషన్, ఆకులవల్లిపాపయ్యచింతరవి, సూబెదార్‌సురేష్, సిద్దిరాములు, అత్కూరిఅంజయ్య, రాఘవయ్య, గోవింద్‌చారి, సుధాకర్, చిట్యాల బాలరాజు, అనిల్, సాదు కిషన్, సత్యం, ప్రవీణ్, నాగరాజు, నవీన్‌కుమార్, మురళి గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడు

### -ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త):**
భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతాచాటిన మహనీయుడు స్వామి వివేకానంద అందరికి ఆదర్శ ప్రాయుడని ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం యువజన సంఘాలు నెహ్రూ యువకేంద్ర, యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్వామివివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు అని, ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చూపి ముందుకు సాగుతున్న యువ ప్రతినిధులనుఘనంగా సత్కరించారు. అలాగే యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సి పల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ నరేష్‌బాబు, వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువజన ప్రతినిధులు బాలకృష్ణ, శ్రీధర్‌గౌడ్, నర్సింలు, సురేష్, నాగరాజుగౌడ్, మనోహర్, శ్రీనివాస్, ప్రశాంత్, నరేష్, రాజు తు పాల్గొన్నారు.

**సిద్దిపేట అర్బన్/కోహెడ, జనవరి 12, ప్రభాతవార్త :**
సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 16 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమానికి సహకరించిన దాత బాలరాజ్ కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. కారయనక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో..**
కోహెడ మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం, జిల్లా యువజన క్రీడా సర్వీసులశాఖ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిక్రిష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంకల్ప సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్, సాయిక్రిష్ణ హాస్పిటల్ నిర్వాహకులు కనగండ్ల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త డాక్టర్ జయశంకర్, వివిధ సంఘాల నాయకులు మంద మల్లేశం, పిడిశెట్టి రాజు, తాళ్లపల్లి ఎల్లయ్య, ఎం.డి.జమాలుద్దీన్, ఎం.డి.షేక్ చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు జాలిగాం రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోపార్టీనాయకులుచంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, జగన్, సతీష్, రాంచంద్రారెడ్డి, దామోదర్‌గౌడ్, అజయ్, తిరపతి, శ్రీకాంత్, రాజు, సుధాకర్, రంజిత్‌కుమార్, సంపత్, శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్, రవి, కనకయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా యూత్‌అండ్‌స్పోర్ట్స్ కార్యాలయంలో

**మనూర్‌లో ..**
**మనూర్, జనవరి 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని మైకోడ్ గ్రామాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మనూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వివేకానంద సేవా సమితి సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయినగర్ కాలనీలో జయంతి వేడుకలు

**రామచంద్రాపురం, జనవరి 12, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద సమాజానికి అందించిన సేవలను శ్రీ బాలజీ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి జిల్లా నాయకులు బలరాం గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ కృష్ణమూర్తి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, సంతోష్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణరెడ్డి, శ్రీను, నాగరాజు, రమణ, పెంటరెడ్డి, సాయి, యాదయ్య, బ్రహ్మం పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనాదారులకు అవగాహన కల్పిస్తున్న మద్దూరు ఎస్సై

**ధూళిమిట్ట (మద్దూరు), జనవరి 10, ప్రభాతవార్త**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం మద్దూరు మండలంలోని సలాక్‌పూర్ బస్టాండ్ వద్ద ఎస్సై షేక్ మహబూబ్ ఆటో డ్రైవర్ల, యువకులు, ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు గురించి తెలియజేశారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయొద్దని, మైనర్ల డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిపారు. వాహనాలకు డాక్యుమెంట్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. జిల్లా యూత్‌అండ్‌స్పోర్ట్ కార్యాలయంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ జయదేవ్ ఆర్యా, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలి :ఎఎస్ఐ

**హుస్నాబాద్‌రూరల్, జనవరి12, ప్రభాతవార్త**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని హుస్నాబాద్ ఏఎస్ఐలు మల్లేశం, సుధాకర్‌లు అన్నారు. ఆదివారం రోజున జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాహణదారులు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, నివారణ, ట్రాఫిక్ నింబదనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వాహణ దారుడు కచ్చితంగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని, ద్విచక్రవాహణదారులు తప్పకుండా హెల్మెట్ దరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు అసలే ఇవ్వవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లితండ్రులతో పాటు వాహనాల యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ వాహణ దారుడు కూడా వాహణం నడిపేటప్పుడు వాహనానికి సంబందించిన అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా వద్ద ఉంచుకోవాలన్నారు.

### తోటపల్లిలో ఉచితవైద్య శిబిరం

**హుస్నాబాద్‌రూరల్, జనవరి12, ప్రభాతవార్త**
మండలంలోని తోటపల్లి గ్రామంలో ఆదివారం రోజున బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ హాస్పిటల్‌హన్మకొండవారుగ్రామంలో ఉచితవైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దాదాపు 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిభిరం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు బంక చందు మాట్లాడుతూ నరసింహహాస్పత్రి వారు ఎలాంటి స్వార్థంగా ఆలోచించకుండా ఉచిత వైద్య శిభిరాలుఏర్పాటు చేయడం అభినందనీయమైన విషయమన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణితో పాటు అసుపత్రి సిబ్బంది ఉన్నారు.

### పోలీసు ఠాణాలో రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**న్యాల్‌కల్, జనవరి 12, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని పోలీసుఠాణా ఆవరణలో ఆదివారం శ్రీ సిద్దివినాయక మండల రజకసంఘంనూతనసంవత్సరం(2025)క్యాలెండర్‌ను రూరల సిఐజక్కులహనుమంతు, ఎస్ఐ చల్లా రాజశేఖర్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు హద్నూర్ మల్లికార్జున్, ఉపాధ్యఓఉలు నరేష్, సలహాదారు హద్నూర్ అడివన్న, నాయకులు రవీందర్, రాములు, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు న్యాల్‌కల్ చంద్రశేఖర్, కోశాధికారి పస్తాపూర్ రవీందర్, ప్రచార కార్యదర్శి రాంతీర్థం మొగులప్ప, మండల నాయకులు గుంజోటి అంజన్న, రమేష్, మెటల్‌కుంట వెంకటేశం, రాజోల మాణికప్ప, రాజోల లచప్ప తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన మోతిమాత జాతర ఉత్సవాలు

**జహీరాబాద్, జనవరి12, ప్రభాత వార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం మోతిమాత జాతర ఉత్సవాలను ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా ప్రారంబించారు. నియోజక వర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని ఉప్పర్‌పల్లి తండాలో కొలువున్న మోతిమాత జాతర ఉత్సవా



ప్రారంభోత్సవానికి జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి జాతర ఉత్సవాలకు ఆంకురార్పణ చేశారు. ఆలయ ఆవరనలో ఉదయం జండావిష్కరణ చేశారు. సోమవారం ఆలయానికి 4 రాష్ట్రాల నుంచి భక్తులు, ప్రముఖులు చేరునని అమ్మవారిని దర్శించుకోనున్నారు. జాతర ఉత్సవాలు ఘనంగా జరిగిలే ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు కిషన్‌రావు పవర్, అధ్యక్షులు కేసు సింగ్, ప్రధాన కార్యదర్శి, ఆలయ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు చేశారు.

# ఇందిరాగాంధీ కుటుంబ త్యాగాలు వెలకట్టలేనివి

### -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, జనవరి 12 (ప్రభాతవార్త):**దేశం కోసం ప్రాణాలు అర్పించిన దివంగతప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రధానమంత్రి పదవి అందించినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియాగాంధీ ఆదర్శనీయులని కొనియాడారు. ప్రాణప్రదంగా చూసుకున్న ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలను పోగొట్టుకున్నప్పటికీ దేశం కోసం ఆమె అందించిన సేవలు ఎప్పుడు గుర్తుండిపోతాయని, యూపిఏ చైర్‌పర్సన్ కష్టకాలంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఆమె అందించిన సలహాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో దేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల అవసరం ఎంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీని తెలంగాణ రాష్ట్రప్రజలు ఎన్నడూ మరువరన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్, మండల మైనార్టీ నాయకుడు అజ్గర్, జంగం రమేష్‌గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నంగునూరి సత్యానారాయణ, కరుణాకర్‌రెడ్డి, ఏఎంసిడైరెక్టర్‌యాదగిరి, రాజుగౌడ్, నందకిషోర్ పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



ప్రియాంక గాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో ఆదివారం కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, వివేకానంద రాజేష్, మాజిద్, రామకృష్ణ, నర్సింలు, తాహేర్, పండరిరెడ్డి, ముంతాజ్‌సేట్, మాణిక్యం, శ్రీకాంత్, దిగంబర్‌రెడ్డి, గుండేరావు పాటిల్, జీవుల నాయక్, భవాని, సిదారెడ్డి, బి రాజు, ఆకాశరావు పాటిల్, శంకర్ ముదిరాజ్, దిల్‌ధర్ ఖాన్, కిషన్ నాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, వగ్గు శంకర్, సంగ్రామ్ నాయక్, దుర్గయ్య, నెహ్రూ నాయక్, పెద్దసాయిలు, చందర్‌రావు, వీరన్న, పండరి తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న లింకు రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్ మున్సిపల్ కౌన్సిలర్‌లు వివేకానంద రాజేష్ చౌహాన్, మజీద్ రామకృష్ణ, హన్మండ్లులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేవారు. లింక్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే ప్రజలకు సౌకర్యాలు కల్గుతాయన్నారు.

## ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు



స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

**నారాయణఖేడ్ టౌన్, జనవరి12, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్ చౌహాన్ మాజీద్, రామకృష్ణ, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్‌లో ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడులు

న్యాల్‌కల్, జనవరి 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను యువకులు ఘనంగా జరుపుకున్నారు. జయంతి కార్యక్రమానికి జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని బస్టాండు ఆవరణలో గల స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువతస్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మున్నూర్ అశోక్, బిజిలిపుర ఈశ్వరప్ప, బోడపల్లి బసవరాజ్, సంజీవ్, నవీన్, రమేష్ పాల్గొన్నారు.

### రక్తదానం చేసిన ఉపాధ్యాయులు




రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందచేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఆదివారం రక్తదాన శిభిరం నిర్వహించారు. శిభిరానికి చేరుకున్న మండల ఉపాధ్యాయులు, తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి, వెంకట్‌రెడ్డి, తుక్కప్పలు రక్తం దానం చేశారు. రక్తదాన శిభిరంలో రక్తాన్ని దానం చేసిన వారికి నిర్వాహకులు ధృవపత్రాలను అందచేశారు.

### సిర్గాపూర్‌లో వివేకానంద జయంతి వేడుకలు



స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న బిజిపి నాయకులు

**సిర్గాపూర్, జనవరి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని స్వామి వివేకానంద విగ్రహాన్ని బిజెపి నాయకులు అరుణ్‌రాజ్ శేరికార్ అందచేయగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కళ్యాణ్‌రావు పాటిల్, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హద్నూర్‌లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**న్యాల్‌కల్, జనవరి 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను (జాతీయ యువజన దినోత్సవం) ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని చావిడి వద్ద గల వివేకానంద విగ్రహానికి యువకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద సమాజానికి అందించిన సేవలను వక్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

### బిజెపి కార్యాలయంలో వివేకానంద జయంతి వేడుకలు



వివేకానంద జయంతిని జరుపుకుంటున్న నాయకులు

**అల్లాదుర్గం, జనవరి12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం బిజెపి నాయకులు స్వామి వివేకా నంద జయంతి ఉత్సవాలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద స్వామి చిత్ర పటాఇకి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద సమాజానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, నాయకులు రవి, యాదగిరి, వీరయ్యస్వామి, శ్రీశైలం, కమలమ్మ, పండరి, శ్రీనివాస్, మహేశ్వర్, నవీన్‌కుమార్, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## జాతి నిర్మాణంలో యువత పాత్ర కీలకం

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ముషీరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** జాతి నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమైనది, శక్తివంతమైనది అన్న స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. ఆదివారం స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ట్యాంక్‌బండ్‌పై నున్న వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ యువత దేశభక్తి, ధర్మభక్తి పెంపొందించుకోవటమే వివేకానందునికి ఇచ్చే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమళకుమార్, మహేందర్‌బాబు, కవాడిగూడ అధ్యక్షులు దిలీప్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఉప ముఖ్యమంత్రికి సన్మానం



బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిన్ని సన్మానిస్తున్న కార్పొరేటర్

**బేగంబజార్, జనవరి 12 ప్రభాతవార్త:** బిజెపి బిహార్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దిలిప్‌జైస్వాల్, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, శాసనసభ్యులు పవన్ జైస్వాల్‌లను జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ శాలువ కప్పి సన్మానించారు.

## ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం



నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారి విద్యార్థులు

**నాంపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** ముద్దులొలికే చిన్నారి విద్యార్థి విద్యార్థుల బుడిబుడి అడుగుల నాట్యసవ్వడిలు, ఆటపాట, లఘు సందేశాత్మక నాటికలు తదితర పలు సాంస్కృతిక ప్రదర్శనలకు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలితకళాతోరణం వేదికైంది. ఆబిడ్స్ స్లేట్‌దిస్కూల్ విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో సంప్రదాయ వస్త్రధారణలతో విభిన్న మనోహర నృత్యాభినయాలతో మార్మోగించి విద్యతోపాటు వినోదంలోనూ సాటిలేదని నిరూపించుకొని విచ్చేసిన తల్లిదండ్రులకు, చూపర్లకు ముచ్చటగొల్పి మనసులు దోచుకుని అలరింపజేశారు. ముఖ్యంగా ఆవకాయ మనందరిది, కలి బలి, చస్కాచస్కా, బోబో తరరా అనే పాటలపై చిన్నారి పాదకదలికలు అబ్బురపరిచాయి. అంతేకాక విద్యార్థులే కార్యక్రమానికి అద్భుత వ్యాఖ్యానం చేయడం విశేషంగా నిలిచింది. జంక్‌ఫుడ్స్ తినొద్దు.... సెల్‌ఫోన్లు చూడొద్దు, రోడ్డుపై వెళ్లేటప్పుడు నిబంధనలు పాటించాలంటూ నృత్యాభినయాలు గొప్ప సందేశాన్ని అందించాయి. అంగరంగ వైభవంగా జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలను స్కూల్ ఛైర్మన్ వాసిరెడ్డి అమర్‌నాథ్ పర్యవేక్షించి విద్యార్థులకు శుభాశీస్సులందజేశారు.

## యువత క్రీడల్లో నైపుణ్యం పెంచుకుని రాణించాలి

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 12 ప్రభాతవార్త:** యువత చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంచుకుని రాణించాలని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ, వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని అబ్దుల్లా పూర్‌మెట్ మండలం అనాజిపూర్ గ్రామంలో అనాజిపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్-10, అనాజిపూర్ పాటి ప్రీమియర్ లీగ్-7, జూనియర్ నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లను ఆయన ఆదివారం యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. యువత లో స్నేహభావం, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. యువత దురలవాట్లకు అలవాటు పడకుండా క్రమశిక్షణతో లక్ష్యాలను చేరాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా జట్ల స్పాన్సర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైభవంగా కరణ్‌బాగ్ శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

**సైదాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:**

సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు, అభిషేకం, బిల్వార్చనల అనంతరం శ్రీ బలిజ మేడలాదేవి, శ్రీ గొల్లకేతమ్మ సమేత శ్రీ మల్లన్న స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం అగ్నిగుండాలు, గొలుసు తెంపడం, ఒగ్గు పూజారులు, శివసత్తులను సన్మానించారు. శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 13వ తేది సోమవారం సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ నల్లపోచమ్మ, శ్రీ మహంకాళి అమ్మవార్లకు బోనాల సమర్పణ, వడిబియ్యం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండ దేవాలయం కార్యనిర్వాణాధికారి వి.ఎన్.వి.సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



శ్రీ మల్లన్న స్వామి కళ్యాణంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



చిలుకానగర్‌లో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్, తదితరులు



రామంతాపూర్‌లో వివేకానందుడికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు



సైదాబాద్‌లో స్వామి వివేకానందుడి విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ



రంగారెడ్డి డివిజన్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

# స్వామి వివేకానందకు ఘన నివాళులు

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త:** నేటి తరం యువత స్వామి వివేకానందుని అడుగుజాడల్లో నడుచుకుని సమాజసేవకు పాటుపడాలని పలువురు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం చిలుకానగర్‌లో స్వామి వివేకానంద యువక్ సంఘ్, ఉప్పల్ చాకలి బస్తీలో స్వామి వివేకానంద కమ్యూనిటిహాల్ వద్ద జరిగిన స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి, డా.రావినూతల శశిధర్, నాయిని బుచ్చిరెడ్డి, అరటికాయల భాస్కర్, బిజెపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, తాడూరి శ్రీనివాస్, బోరంపేట మురళీ, కోల రవికుమార్‌గౌడ్, స్వామి వివేకానంద యువక్ సంఘ్ సభ్యులు కటకం శ్రీకాంత్, ఉమేష్ సింగ్, కటకం సంజయ్, కొంపల్లి బాలరాజు, రవీందర్, సలహాదారులు ముక్కాల రామకృష్ణ, ముక్కాల హరికృష్ణ, చిల్వేరు సత్యనారాయణ, ముశ్యం జయచందర్, జి.నర్సింగ్ రావు, సకినాల ప్రసాద్, దండుగుల స్వామి, జంగా వెంకటేష్, జి.శరత్‌కుమార్, ఆలే నరేందర్, అఖిలేష్, నరేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్‌లోని స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల గీత, మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, పిల్లి నాగరాజు, సంఘం నేతలు ఎర్ర రాకేష్, నాగుల సురేష్, బూత్కూరి సాయికుమార్‌గౌడ్, పసుపునేటి కృష్ణ, నవీన్, రాజ్‌కుమార్, రవి, మధు, రాకేష్, రాజేష్, శ్రీనివాస్, నాగులు, నవీన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్ ప్రధాన రహదారిలోని చెరువు కట్టపై స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరత ప్రముఖ్ ఎమ్మెస్ తీర్థ, ప్రముఖులు ప్రదీప్‌కుమార్, బాగ్ సేవ ప్రముఖ్ జగదీష్, రావి శ్రీనాద్, వేదాంత రామం, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, ముత్తినేని జగదీష్, దర్బ శ్రీనివాస్, పలువురు బిజెపి నేతలు, స్వయం సేవకులు పాల్గొన్నారు.

**వెంకట్‌రెడ్డినగర్‌లో..**

రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సుప్రయూత్ వింగ్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వెంకట్‌రెడ్డినగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ కక్కిరేణి చేతన, సుప్ర యూత్ వింగ్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ పాల్గొని స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. యువతకు స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు లక్ష్మణ ప్రసాదశర్మ, మహేశ్వర్‌రెడ్డి, చంద్రమౌళి, పారుపల్లి హనుమంతరావు, చెల్లోజు ఎల్లాచారి, నాగుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, గడ్డం వెంకటసాయి, లక్ష్మణ్, సుధాకర్, వెంకటేష్‌గుప్త, హరీష్, సుదర్శన్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**సైదాబాద్‌లో...**

**సైదాబాద్, జనవరి 12 ప్రభాతవార్త:** నేటి యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన మార్గంలో నడవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా సైదాబాద్‌లోని ఆయన విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ భారత దేశ గొప్పదనాన్ని, సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, మలక్‌పేట కన్వీనర్ గజానంద్, ఓబిసి కన్వీనర్ గంగిశెట్టి రాజేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సూరజ్, నాయకులు సుభాష్, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

**రంగారెడ్డి డివిజన్ గాంధీనగర్‌లో...**

**కొంపల్లి, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద మాటలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం 127 రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని అన్నారు. అనంతరం గాంధీనగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు జల్దా రాఘవులుని వారి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు బాలు నేత, మాధవరెడ్డి, ఆనంద్, సందీప్, సాయి, శ్రీకాంత్, రామచందర్, సతీష్ గట్టోజి, ఎర్వ సాయికిరణ్(బంటి), యాదవ రెడ్డి, గౌసుద్దిన్, స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సెక్రటరీ ఎల్లయ్య, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, వెంకట సాయి, వెంకటరమణ, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

**బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో...**

**నిజాంపేట్, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జీవితం, ఆయన బోధనలు, సూక్తులు ప్రతీ ఒక్క వ్యక్తికి స్ఫూర్తిదాయాకమైనవి డా. ఎస్.మల్లారెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) అధ్యక్షులు అనిరుద్రయాదవ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమాని ప్రగతినగర్ మోర్ సూపర్ మార్కెట్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వివేకానందునికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ సుమన్ రావు, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్‌గౌడ్, మహిళా మోర్చా నవ్య, సీత, ఉపాధ్యక్షులు శివ కుమార్ గుప్తా, సోషల్ మీడియా కన్వీనర్ సాయి కిషోర్, వీరయ్య, ప్రసాద్ రెడ్డి, అంజి బీజేవైఎం నాయకులు నర్సింహా రెడ్డి, భూపాల్, కార్తీక్, భరత్ రెడ్డి నివాళులర్పించారు.

**జియాగోడలో...**

**జియాగూడ, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామివివేకనంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం యువజన సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జియాగూడలోని శ్లోకా దిహైస్కూల్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ సేవాసమితి, తెలంగాణ మహాత్మాజ్యోతిరావుపూలే యువ మంచ్, నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామివివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యువకులు రక్తదానం చేసి నీలోఫర్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు అందచేశారు. ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బోయిని దర్శన్ మాట్లాడుతూ వివేకనంద స్వామి అడుగుజాడల్లో నేటి యువతి, యువకులు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, శివచరణ్, కె.ఎం.గురచరణ్, ఎం.ప్రభాకర్, పి. మహేందర్, సుఖ్‌పాల్‌సింగ్, కె.రాజేందర్, నీలోఫర్ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ వైద్యులు నరేందర్‌నాయక్, కౌన్సిలర్లు రామలక్ష్మి, నర్సింగ్, అనిల్‌కుమార్, అంకంరాజు రక్తదానం చేసిన వారికి ఆసుపత్రి తరపున సర్టిపికెట్లను అందచేశారు.

**చిక్కడపల్లిలో...**

**చిక్కడపల్లి జనవరి 12 ప్రభాతవార్త:** సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త స్వామి వివేకానంద అని బిజెవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద బిజెపి రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్వామి 163 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, బిజెపి నేతలు కిరణ్‌కుమార్, జె.శ్రీనివాస్, గోకా మంగళ పాల్గొన్నారు.

**బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో...**

**చిక్కడపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో స్వామి వివేకానంద స్వామి 163 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నిరంజన్‌రెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ధీరుడు ఒక్కసారే మరణిస్తాడు, పిరికివాడు క్షణం క్షణం మరణిస్తాడు, పోరాడేవాడే విజయంసాధిస్తాడు అని విజయం వెనక ఉన్న రహస్యాన్ని విశ్వవ్యాప్తి చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు.

నిత్య చైతన్య స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ ప్రముఖులు వి.నాగ భూషణం, ఎస్.మురలీకృష్ణ, సంస్థ ప్రధానకార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, కోశాధికారి ఎం.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేటలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లారెడ్డి



చిక్కడపల్లిలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భరత్‌గౌడ్



సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోఉన్న పతంగులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

## సిఎం రేవంత్‌రెడ్డి ఫొటో పతంగులు పంపిణీ

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్‌లోని ఆయన నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంతో ఉన్న పతంగులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా యువజన సంఘం నేతలు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గం అధ్యక్షుడు కిషోర్, నాయిని శ్రీనివాస్, వెంకట్, దినేష్, మల్లికార్జున్, కాంతారావు, తరుణ్, నరేందర్, టిల్లు, మహేష్ పాల్గొన్నారు.

## బస్తీలు, కాలనీలను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

**మెహిదీపట్నం, జనవరి 12, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గంలోని బస్తీలు కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహిద్దీన్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ నగర్ కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, స్పీడ్ బ్రేకర్లతో కూడిన పలు సమస్యల వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కౌసర్ మహిద్దీన్ కు కాలనీ అధ్యక్షులు విజయకుమార్ సింగ్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ... కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న గతంలో తన దృష్టికి రాగానే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అని తెలిపారు. సత్యనారాయణ నగర్ కాలనీ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, స్పీడ్ బ్రేకర్ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో కాలనీవాసులు రాజు చారి, యాదిరెడ్డి, యాదయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సంగమేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్, ప్రభాకర్, సందీప్ లు ఉన్నారు.



ఎమ్మెల్యే కౌసర్‌మోహిద్దీన్‌కు సమస్యల పత్రాన్ని అందజేస్తున్న కాలనీవాసులు



ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ మల్కాజిగిరి ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, ఐపోకస్ సభ్యులు వాసుదేవశర్మ, ఇంటలిజెన్స్ ఎసిపి నరసింహారెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మిమాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, ముగ్గులపోటీలు, హరిదాసుల కీర్తనలు, పిల్లల ఆటపాటలతో అలరించారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబర్చిన భువనేశ్వరి, విష్ణుల సహకారంతో బహు మతులు అందజేశారు. బహుమతులు వరుసగా విజయ, ప్రశాంతి, పావని, నీరజా సుచరిత ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో రైతు సంఘం నేతలు దుబ్బ నరసింహారెడ్డి, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, శ్రీహరి, శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, నరేంద్ర చౌదరి, సునీల్, అంజిరెడ్డి, మధుసూదన్ రావు, సుధాకర్‌రెడ్డి, మహేష్, గణేష్, కిషన్‌రావు, కోటేశ్వర్‌రావు, మంజుల, స్వప్న పాల్గొన్నారు.

**ఉప్పల్ మినీ శిల్పారామంలో...**

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నుంచి సంక్రాంతి సంబరాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులు, బుడబుక్కలు, జంగమదేవరులు, పిట్టల దొర, ఎరుకలసాని విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బోగి సంర్భంగా సోమవారం నుంచి పిల్లలకు బొగి పళ్ల ఉత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి బోగి పాటలు, గోదా కళ్యాణం, కూచిపూడి భరత నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వహకులు తెలిపారు.



విన్యాసాలు చేస్తున్న కళాకారులు



కురుమ సంఘం క్యాలెండర్ అవిష్కరిస్తున్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

## ఉప్పల్ కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త :** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అవిష్కరించారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులు గొరిగె కృష్ణ, గొరిగె మల్లేష్, ఉప్పల్ జోన్ అధ్యక్షుడు రేవు కృష్ణయ్య, బిజెపి నాయకులు కొల్లు బాలరాజు, జోన్ ఉపాధ్యక్షుడు గొరిగె పెద్ద మల్లేష్, ఉప్పల్ అధ్యక్షుడు చిందం వెంకటేష్, వర్కింగ్ ప్రసిడెంట్ బర్ల కృష్ణ, వెలుగుగుట్ట ఆలయం చైర్మన్ జన్ని రఘు, గొరిగె ఐలయ్య, కొండ్రు హనుమంతు, గొరిగె బాలమల్లేష్, బట్కిరి బీరప్ప, ఎర్ర శ్రీనివాస్, కర్రె శ్రీనివాస్, శాగ పెంటయ్య, నర్రి మహేందర్, కె.సత్యనారాయణ, మోటే నరసింహా, బట్కిరి మంజుల, లత,త ఇందిర, రాకేష్, గొరిగె ఐలేష్, రాజు, రవితేజ, సోము బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కురుమలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని, ఐక్యంగా ఉండి తమ సమస్యలు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కురుమ సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ రవాణా కార్యాలయంలో ముగ్గుల పోటీలు

**ఉప్పల్, జనవరి 12 ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఆర్‌టిఒ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.రఘునందన్ గౌడ్, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి, ఎంవిఐ ఉమా, ఎఎంవిఐలు శ్రీనివాస్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంక్రాంతి సందర్భంగా వాహనదారులు నిబంధనలు పాటించాలని, ప్రమాదాలకు గురికావదని సూచించారు. సంక్రాంతి పండుగ ఆనందోత్సవాలతో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రవాణా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ముగ్గులను తిరకిసుతన్న డిటిఒ. ఎం.రఘునందన్‌గౌడ్, ట్రాఫిక్ సిఐ లక్ష్మిమాధవి




## జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

**సిద్దిపేట రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :** జిల్లాలోని పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 13 నుంచి 28 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సీపీ డాక్టర్ అనురాధ ఆదివారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు,సమావేశాలు నిర్వహించ రాదన్నారు. పై కార్యక్రమాలు నిర్వహణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు,కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తపవన్నారు. జిల్లాలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించి డిజె వినియోగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరిచాలన్నారు.

## జీవితాలను బుగ్గి పాలు చేసుకోవద్దు : సిఐ

**అక్కన్నపేట, జనవరి12, ప్రభాతవార్త** తాత్కాలిక ఆనందాల కోసం యువత తమ విలువైన జీవితాలను బుగ్గిపాలు చేసుకోకూడదని హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున మండలం లోని అంతకపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ప్రీమియర్ లీగ్‌కి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సన్మార్గం వైపు పయనించాలన్నారు. నిర్వహించిన ప్రీమియర్ లీగ్‌లో యువత యువత ఆటలు ఆడడం స్నేహపూర్వక వాతావరణానికి దారితీసిందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు పవణ్‌శర్మ, కోయ్యడ క్రాంతి, శ్రీకాంత్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ సృజన్‌కుమార్ క్రీడాపోటీలకు తమ వంతు సహకారం అందిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట ఎస్‌ఐ విజయ్‌భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటనర్సయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న హరీష్‌రావు

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త :** దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు కర్తవ్యాన్ని బోధించిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ హిందు మత ఔన్నత్యాన్ని..భారత దేశ సాంస్కృతిన చారిత్రిక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారని తెలిపారు. తన ప్రసం గాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిం చాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు కాటం రఘురాం తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పిస్తున్న హరీష్‌రావు

ఉత్సవాలు ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో రాజకీయపార్టీలు, వివిద సంఘాల ఆద్వర్యంలో నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఐబి గెస్ట్ హౌస్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చి రెడ్డి, ఎక్స్ జెడ్ పి టి సి మనోహర్ గౌడ్, కౌన్సిలర్లు మంజులత నాగరాజు గౌడ్ లావణ్య ప్రభు గౌడ్, విట్టల్‌లు పూలమాలలువేసి నివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో ,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**బిజెపి ఆధ్వర్యంలో....**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ గ్రాడ్యుయేషన్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సి అంజి రెడ్డి, బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డిలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి తరానికి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు డాక్టర్ రాజు గౌడ్ బిజెపి సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ ఎల్లన్న మీనా గౌడ్ పుల్లంగారి సురేందర్, అశ్వంత్, శ్రీకాంత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, అజయ్, తులసి ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, అభినవ్ ఆనంద్, చంద్రశేఖర్ ఆదిత్య సతీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో..**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని వివేకానంద విగ్రహానికి ఫోరం ఫర్ బెటర్ నాయకులు పూల మాల వేసి ఘనంగా జయంతి కార్యక్రమం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపా ధ్యక్షులు సజ్జద్ ఖాన్, సహా కార్యదర్శి పాండు రంగం, కార్యవర్గ సభ్యులు తిమ్మా గాళ్ళ రాజు, సాయి వరాల, బంజారా నాయకులు బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఫసల్‌వాదిలో....**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి డిసిసిబి వైస్ చైర్మేన్ పట్నం మాణిక్యంపూలమాలవేసి నివాళులు ఆర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

### బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని రామదాస్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత్ విశ్వగురు కావాలని కన్న కలలను సార్ధకం చేసే దిశలో ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యునిగా వారు యువతకు దిశానిర్దేశం చేసిన విషయాలను, చికాగోలో ప్రసంగించిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, సుభాష్ చంద్రగౌడ్, గడ్డం కాశీనాథ్, లోకేష్, శివ, రాజు, విఠలేష్, సంగీత, ప్రవలిక ,రాము, నాగరాజు, శ్రీనివాస్, భాను, రాహుల్, సన్నీ, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

**స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి**



వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:** స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా అధికారులు, జిల్లా యువజన నాయకులతో కలిసి కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అందరికీ శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని, ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా అని, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని, వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజంపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు. హిందూతత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి అని, అతిపిన్న వయస్సులోనే రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడని, నేటి యువతరం వారి భావనలు, ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ముందు ఉంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో ...**

**సంగారెడ్డిమున్సిపాలిటి జనవరి 12, ప్రభాతవార్త:** స్వామీ వివేకానంది జయంతి



స్వామి వివేకానందా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి గోదావరి అంజిరెడ్డి



స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు ఆర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## గ్రామాల్లో మద్యం కిక్కు..

### టీ దుకాణాల కంటే ముందే.. బెల్టుషాపులు తెరుస్తున్న వైనం

**ధూళిమిట్ట (మద్దూరు), జనవరి 10, ప్రభాతవార్త**

మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో బెల్టు దుకాణాలల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. ఆయా గ్రామాల్లో టీ దుకాణాలకంటే ముందే బెల్టు దుకాణాలు తెరుస్తున్నారు. ఉదయం 6గంటలకే దుకాణాలు తీసి మందు బాబు లను మద్యం సేవించేందుకు ఆహ్వానిస్తున్నారు. బెల్టు దుకాణాల నిర్వహకులు కొంత మంది సంబంధిత అధికారులకు మామూళ్ళు ఇస్తున్నారు కనుకే ఇంత దర్జాగా మద్యం అమ్ముతున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. పచ్చని పొలాలతో వెలుగొందాల్సిన పల్లెలు బెల్టుషాపుల మద్యం మహమ్మారి పుణ్య మా అని యువత మత్తులో జోగుతోంది. ప్రశాంతంగా ఉండాల్సిన పల్లెలు తరుచు గొడవలతో వెలుగోందుతున్నాయి. పచ్చగా ఉండాల్సిన సంసారాలు కుప్పకూలిపోతున్నాయి. పదుల వయస్సు కలిగిన యువకులు మద్యంకు బానిసలై తమ భావితరానికి వారే ముళ్ళబాటలను వేసుకుంటున్నారు. గ్రామాల్లో నిత్యావసర సరుకులు దొరికే కిరాణాషాపులు సరిగా లేని పల్లెల్లో సైతం మద్యం బెల్టు షాపు కేంద్రాలుగా విరజిల్లుతున్నాయి. గ్రామాల్లో జాతరలు నిర్వహిస్తే మద్యం బెల్టుషాపులు వేలం పాటలు నిర్వహిస్తున్నా రంటే అమ్మకాలు ఎంత జోరుగా, బహిరంగంగా జరుగుతున్నాయే తెలుస్తుంది. ప్రభుత్వం దృష్టి సారించి పట్టణ, గ్రామాల్లో మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోకపోతే పల్లెలన్ని మద్యంతో నిండిపోయి యువత మద్యానికి బానిసై చెడు అలవాట్లకు పాల్పడే అవకాశం ఎంతైన ఉందని పలువురు అనుకుంటున్నారు.



## ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్షాలపై దాడులు చేయడమా...!?

### మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్‌రూరల్, జనవరి12, ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష నాయకులు, కార్యాలయాలపై దాడులు చేయడమేనా అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రశ్నించారు. ఆదివారం రోజున ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ రాజ్యం తెచ్చామంటూ నీతులు చెప్పుకున్న కాంగ్రెస్ నాయకులు ఆ రాజ్యం విలువలు ఏంటో సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష నాయకులు, కార్యాలయాలపై దాడులు చేయడమేనా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి ఇలాంటి దాడులు ఎక్కువవుతున్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో గుండాల రాజ్యం సాగుతోందన్నారు. యాదాద్రి మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాదానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్దం అని గుర్తు చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 10 ఏండ్లు అధికారంలో ఉన్నా పాలన ప్రశాంతంగా సాగిందని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇలాంటి దాడులకు పాల్పడడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నాయకుల దాడులు బెదిరింపులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బయపడేవారు కాదన్నారు. ఎన్ని దాడులు చేసినా అక్రమ కేసులు బనాయించినా ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామన్నారు. ప్రభుత్వ విదానాలపై శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సి ప్రభాకర్, పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డిల అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతును నొక్కలేరని విమర్శించారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకుందాం

-నేడు డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్

-ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్



కైట్ ఫెస్టివల్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సర్దార్‌ఖాన్

**గజ్వేల్, జనవరి 12 (ప్రభాతవార్త):** సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. గజ్వేల్‌లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సోమవారం జరిగే కైట్ ఫెస్టివల్ కార్యక్రమ ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పండుగలను అధికారికంగా నిర్వహించడమే కాకుండా పండుగల ప్రాముఖ్యత గురించి అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు, యువత ఉత్సాహం నింపే కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్‌గౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు అజ్గర్, దప్పు గణేష్, కొడకండ్ల బాలు, అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :** గొల్లపల్లిలోని శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవ ఉత్సవాలు రెండు రోజులుగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. నిర్వాహకులు ఆలయ నిర్మాణదాత వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక ఘటాభిషేకం ఎంతో నియమ నిష్టలతో జరిగింది. అనంతరం కన్నుల పండుగగా శ్రీ మల్లన్న దేవుడి కళ్యాణం జరిగింది. అదేవిధంగా ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో అగ్నిగుండం నియమ నిష్ఠలతో నిర్వహించారు. అంతేగాక రంగురంగుల పూలతో అలంకరించిన బండ్ల ఊరేగింపు ఆనందోత్సవాలతో జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఆలయ నిర్మాణ దాత వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు ప్రజలు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, యజ్ఞ హోమాలు, మంగళవారం రథోత్సవం వంటి కార్యక్రమాలు ఉంటాయని వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు.

## మహిళలను మోసం చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుంది

### మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** బతుకమ్మ చీరలు బంద్ చేసి.. కళ్యాణ లక్ష్మీ తులం బంగారం ఎగొట్టి..మహిళలను మోసం చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సంక్రాంతి సంబురాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. పుట్టిన ఊరు, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం చాలా ముఖ్యమన్నారు.

**సిద్దిపేటను అన్నింటిలో ఆదర్శంగా నిలుపుకున్నాంన**

సిద్దిపేటను అన్నింటిలో ఆదర్శంగా నిలుపుకున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 4వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. కాలంతో పని లేకుండా కాళేశ్వరం నీళ్లతో నిరంతరం నిండుకుండల రంగనాయక సాగర్ ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ముగ్గులో చూపించి మహిళలు కాంగ్రెస్ పార్టీ కళ్ల తెరిపించారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ కొండం కవిత, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణ హత్య

**సంగారెడ్డి టౌన్, జనవరి 12, ప్రభాతవార్త:** ఓ కేసులో అనవసరంగా ఇరికించాడన్న కక్షతో ఓ యువకుడిని మరో యువకుడు హత్య చేసిన సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సిఐ ఎస్ రమేష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర జిల్లాకు చెందిన షేక్ సమీర్ అలియాస్ అమూల్ (27) జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టనానికి వలస వచ్చి డ్రైవర్‌గా పనులు చేస్తూ పట్టణంలోని శాంతినగర్‌లో భార్య, పిల్లలతో జీవనం సాగిస్తున్నాడన్నారు. సమీర్ డ్రైవర్ పనితో పాటు చాటుమాటుగా దొంగతనాలు చేస్తూ ఉన్నాడన్నారు. సమీర్‌పై సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు పటాన్‌చెరు, శంకరపల్లి, సదాశివపేట పోలీసు ఠాణాలో దొంగతనం, ఇరత కేసులు నమోదయి ఉన్నాయన్నారు. సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటకు చెందిన అనీస్ (32)ను ఓ కేసులో నిందితుడిగా సమీర్ ఇరికించాడన్న కోపంతో అనీస్ సమీర్‌పై కక్ష పెంచుకుని అదునుకోసం వేచి చూస్తూ ఉండగా శనివారం రాత్రి పట్టణంలోని సితార థియేటర్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో తనతో పాటు తెచ్చుకున్న కత్తితో సమీర్ గొంతు, మెడపై కోసి హత్య చేశాడన్నారు. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు నిందితుడు అనీస్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి నిందితుడు అనీస్‌ను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎస్ రమేష్ వివరించారు.

### పెద్ద చెరువులో దూకి యువకుడు మృతి

**అమీన్‌పూర్, జనవరి 12 ప్రభాతవార్త:** కుటుంబ కలహాల నేపథ్యంలో పెద్ద చెరువులో దూకి శ్రీకాంత్ (38) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం శ్రీకాంత్ అనే యువకుడు అర్ధరాత్రి ఇంట్లో భార్యతో గొడవ పడి పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రెస్క్యూ టీం సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి: ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారం నడుచుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్ గుప్తా, నాగరాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో 10 వ వార్డు 11వ వార్డు మహిళలకు సంక్రాంతి పండుగ పురస్కరించుమని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలైన వారికి బహుమతుల ప్రధానం చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ వార్డుల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మన సాంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని ఆమె సూచించారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, పండగలు విశిష్టత లను అందరికీ తెలియజేవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గుల పోటీలో విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి, నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి తో పాటు మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, జ్ఞానేశ్వర్ గుప్తా, నాగరాజు గౌడ్, షేక్ హుస్సేన్, ఆంజనేయులు గౌడ్, వెంకటేశం గుప్తా, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్, కిషోర్, ఆంజనేయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

### వివేకానంద అడుగుజాడల్లో నడవాలి : బిజెపి

**నర్సాపూర్ జనవరి 12. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ వివేకానంద స్ఫూర్తిని తీసుకొని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని నర్సాపూర్ బిజెపి నాయకులు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద స్వామి విదేశాల్లో పర్యటించి భారతదేశ ఖ్యాతిని కీర్తి ప్రతిష్టలను చాటాడని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందాలి

- వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి
- ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 12 ప్రభాతవార్త:**

వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని సబ్ సెంటర్‌లు, పీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్‌సీల వైద్యాధికారులతో, ఏఎన్ఎం, ఆశలతో ఓపీ, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పీహెచ్‌పీ వైద్యాధికారులు సబ్ సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్య శాఖకు సంబంధించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్‌బీఎస్‌కే టీం క్షుణ్ణంగా పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితులపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలని, ప్రయివేట్ ఆసుపత్రిలో అధిక సంఖ్యలో సిసెక్షన్‌లు జరుగుతున్నాయని, దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్‌లు, డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియెంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్, పీహెచ్‌సీల వారీగా వైద్య సేవలు మెరుగుపడాలన్నారు. ప్రతి పీహెచ్‌సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో బాలింతతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్